క్లుప్తంగా

బీజేపీలో పలువురి చేరిక



బోధన్‌రూరల్‌(బోధన్‌): మండలంలోని బిక్నెల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు సోమవారం బీజేపీలో చేరారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డి మోహన్‌ రెడ్డి వారికి బీజేపీ కండువాలు కప్పి వారిని, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లి బీజేపీని బలపర్చాలన్నారు. వివిధ మోర్చాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు



రెంజల్‌(బోధన్‌): రోడ్డు కోసం రెంజల్‌ గ్రామ రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం 13వ రోజు కొనసాగాయి. బందల్ల రోడ్డుకు 8 సంవత్సరాల కిందట రూ. కోటి 54 లక్షల నిధులు మంజూరయ్యాయని పనులు మాత్రం పూర్తికాలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు రోడ్డు పనులు ప్రారంభించి న్యాయం చేయాలని కోరుతున్నారు. రైతులు చక్కరాజుగౌడ్‌, పోశెట్టి, శ్రీను, భూమేష్‌, బుజ్జి, వెంకటి, శ్రీనివాస్‌, ఒడ్డెన్న, నారాయణ, నర్సయ్య పాల్గొన్నారు.

ట్రాఫిక్‌ నిబంధనలు పాటించాలి



బాల్కొండ: వాహనాదారులు ట్రాఫిక్‌ నిబంధనలు పాటించాలని నిర్మల్‌ బీఈవో పీఆర్వో బడుగు స్వామి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన రోడ్డు భద్రత నియమాలపై వాహనాదారులకు అవగాహన కల్పించారు. వాణిజ్య, భారీ వాహనాలకు రిఫ్లెక్సన్‌ స్టిక్కర్స్‌ను అతికించారు. ఉప సర్పంచ్‌ షేక్‌ వాహబ్‌, సిబ్బంది తదితులు పాల్గొన్నారు.

రోడ్డుపై కేజ్‌వీల్స్‌ నడపొద్దు



బాల్కొండ: రోడ్లపై కేజ్‌వీల్‌ ట్రాక్టర్లు నడపొద్దని ఏఎస్సై శంకర్‌ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన ట్రాక్టర్‌ యజమానులకు, రైతులకు అవగాహన కల్పించారు. కేజ్‌వీల్స్‌ ట్రాక్టర్లు రోడ్లపై వెళితే సీజ్‌ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను పక్కాగా ఉంచాలి



మోర్తాడ్‌: పాఠశాలల్లో అన్ని రకాల రికార్డులను పక్కాగా ఉంచాలని ఎంఈవో ఆంధ్రయ్య సూచించారు. మోర్తాడ్‌, ఎర్గట్ల మండలాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సోమవారం ఆయన సమావేశంను నిర్వహించారు. మధ్యాహ్న భోజనం, ఆడిటింగ్‌, పాఠ్యపుస్తకాల పంపిణీ, నోటు బుక్కుల పంపిణీ ఇతరత్రా వివరాలను రికార్డులలో నమోదు చేసి ఉంచాలని సూచించారు.

మున్నూరుకాపుల సమస్యలు పరిష్కరించాలి



నందిపేట్‌(ఆర్మూర్‌): మున్నూరు కాపుల సమస్యలను పరిష్కరించాలని, మున్నూరుకాపు ఫైనాన్స్‌ కార్పొరేషన్‌ ఏర్పాటుచేసి, నిధులు మంజూరు చేయాలని సంఘ సభ్యులు డిమాండ్‌ చేశారు. మండలంలోని ఖుదావంత్‌పూర్‌ గ్రామంలో సోమవారం సంఘ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పలు అంశాలపై ఏకగ్రీవ తీర్మానం చేశారు. మున్నూరు కాపు ప్రతినిధులు మచ్చర్ల విజయ సామ్రాట్‌, మంగ్లరపు నవీన్‌, నాగ గంగారెడ్డి, నిఖిల్‌, హరీష్‌, చిరంజీవి, సాయన్న, విఠల్‌ పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణానికి స్థలం కొరత

- కేటాయించిన స్థలంపై వివాదం
- బాల్కొండ మండల కేంద్రంలో దుస్థితి



బాల్కొండ మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణానికి కేటాయించిన స్థలం

బాల్కొండ: పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లు ఉంది బాల్కొండ మండల కేంద్రం పరిస్థితి. మండల కేంద్రంలో తెలంగాణ క్రీడా ప్రాంగణం నిర్మించుటకు స్థలం కొరత ఏర్పడింది. గతంలో కేటాయించిన స్థలంపై వివాదం తలెత్తడంతో, ప్రస్తుతం కోర్టులో కేసు నడుస్తుంది. దీంతో అన్ని గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. కానీ ఏడాది గడిచిన బాల్కొండలో నిర్మించలేదు.

ఇదీ పరిస్థితి..

మండల కేంద్రంలో కొండ ప్రాంతం పక్కన రెండెకరల ప్రభుత్వ స్థలం ఉంది. అందులో నుంచి 20 గుంటల భూమిని క్రీడా ప్రాంగణానికి రెవెన్యూ అధికారులు కేటాయించారు. కానీ ఆ స్థలంలో గతంలోనే గ్రామానికి చెందిన పలువురికి ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాల కోసం పట్టాలు ఇచ్చిందని కోర్టుకెళ్లారు. దీంతో పంచాయతీ కోర్టు పరిధిలో ఉంది. దీంతో పంచాయతీ తేలేవరకు క్రీడా ప్రాంగణం నిర్మాణం జరిగేటట్లు లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ భూములు ఉన్నా..

మండల కేంద్రంలో అనేక ప్రభుత్వ భూములు ఖాళీగా ఉన్నాయి. వాటిలో కూడా క్రీడా ప్రాంగణం నిర్మించే అవకాశం ఉంది. కానీ క్రీడా ప్రాంగణ స్థలాకు రాజకీయ రంగు పులుమడంతో స్థల వివాదం మరింత ముదిరింది. మండలకేంద్రంలో ఇది వరకే అనేక భూములు కబ్జాకు గురైనట్లు ఆరోపణాలున్నాయి. అనేక సార్లు అధికారులు భూముల చుట్టు కొలతలు చేసి హద్దులు ఏర్పాటు చేసినా, మళ్లీ అదే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బాల్కొండ మండల కేంద్రంలో ప్రభుత్వ భూముల రక్షణకు వెంటనే చర్యలు చేపట్టాలని, క్రీడా ప్రాంగణానికి అనువైన స్థలాన్ని కేటాయించాలని పలువురు కోరుతున్నారు.

కోర్టు పరిధిలో ఉంది..

మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణం కోసం 20 గుంటల ప్రభుత్వ భూమిని కేటాయించాం. కొందరు కోర్టుకు వెళ్లడంతో ఈ వివాదం కోర్టు పరిధిలో ఉంది. ఈ నెల 20న విచారణకు ఉంది.

– వినోద్‌, తహసీల్దార్‌, బాల్కొండ

ఆధ్యాత్మికం..

ఉమామహేశ్వరుడికి జలాభిషేకం



నందిపేట: మండలంలోని ఉమ్మెడ గ్రామంలో సోమవారం గ్రామస్తులు గోదావరి తీరంలో గల ప్రాచీన ఉమామహేశ్వరాలయంలో గోదావరి నీళ్లతో స్వామివారికి జలాభిషేకం చేశారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ, జలాభిషేకం నిర్వహించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. గర్భగుడిని పూర్తిగా గోదావరి నీటితో నింపి ఉంచారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు



ఆర్మూర్‌టౌన్‌: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై గల శివాలయంలో సోమవారం నవనాథ సిద్ధేశ్వరుడికి, అన్నపూర్ణదేవికి లక్షగాజులతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్‌ఎస్‌ నియెజక వర్గ ఇన్‌చార్జి రాజేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులు అభిషేకాలు, పూజలు చేశారు. అనంతరం భక్తులు ఆలయ పరిసర ప్రాంతాల్లో స్వామివారికి పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.

వైభవంగా మండల పూజ



రుద్రూర్‌: చందూర్‌ మండల కేంద్రంలోని మహలక్ష్మీ ఆలయంలో సోమవారం మండల పూజ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా లక్ష్మీ గణపతి హోమం నిర్వహించి, ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

సమస్యల పరిష్కారానికి పోరాడుతాం

బోధన్‌ : కళాశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని బీవీఎస్‌ (భారతీయ విద్యార్థి సేన) జిల్లా కో–కన్వీనర్‌ చింతాకుల లోకేష్‌గౌడ్‌ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్‌ కళాశాలలో సోమవారం ఆయన విద్యార్థులతో మాట్లాడారు. చదువుపై నిర్లక్ష్యం చూపవద్దని విద్యార్థులకు సూచించారు. స్వచ్ఛందంగా విద్యార్థులు తమ సంఘంలో చేరారని తెలిపారు.

పార్టీ పటిష్టతకు కలిసికట్టుగా పనిచేయాలి



బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న సురేందర్‌ రెడ్డి

రుద్రూర్‌: కొత్త, పాత భేదాలు చూపకుండా బీఆర్‌ఎస్‌ నాయకులందరూ పార్టీ పటిష్టత కోసం కలిసికట్టుగా పని చేయాలని బాన్సువాడ నియోజకవర్గ బీఆర్‌ఎస్‌ ఇన్‌చార్జి పోచారం సురేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. పోతంగల్‌ మండలం హంగర్గాఫారంలో సోమవారం చేతన్‌నగర్‌, హంగర్గా గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు 20మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ... స్పీకర్‌ పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. మండల బీఆర్‌ఎస్‌ అధ్యక్షుడు, హంగర్గాఫారం సర్పంచ్‌ ఎజాజ్‌ఖాన్‌, ఏఎంసీ వైస్‌ చైర్మన్‌ రామిరెడ్డి, శ్రీనివాస్‌రావు, కిశోర్‌బాబు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె చేస్తాం



సమ్మెలో కూర్చున్న జీపీ కార్మికులు

వర్ని: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నన్నేసాబ్‌ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల కేంద్రంలో జీపీ కార్మికుల సమ్మె సోమవారం 5వ రోజు కొనసాగిందిది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులపై అధికారులు బెదిరింపులకు పాల్పడడం సమంజసం కాదన్నారు. జీపీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లిలో..

ఎడపల్లి(బోధన్‌): మండలకేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బంది చేపట్టిన సమ్మె సోమవారం 5వ రోజుకు చేరింది. కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మల్లేష్‌, గంగాధర్‌ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌ గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్‌ చేశారు. కార్మికులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనలో వెనకడుగు వేయొద్దు



విద్యార్థులకు అవార్డులు అందజేస్తున్న ఫాతిమా

బోధన్‌టౌన్‌(బోధన్‌): ప్రతీ విద్యార్థి తమ లక్ష్య సాధనలో వెనకడుగు వేయరాదని, పట్టుదల, క్రమశిక్షణతో ముందుకు సాగి, ప్రతిభను చాటాలని అయేషా వెల్ఫేర్‌ ట్రస్ట్‌ చైర్‌పర్సన్‌ అయేషా ఫాతిమా అన్నారు. పట్టణంలోని అప్నా ఫంక్షన్‌ హాల్‌లో సోమవారం 2023 అకడమిక్‌ ఎక్సలెన్స్‌ అవార్డు ప్రదానోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. విద్యార్థులు తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయరాదన్నారు. అనంతరం నియోజకవర్గంలో ఎస్సెస్సీ, ఇంటర్‌ సహా ఇతర పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఆర్డీవో రాజేశ్వర్‌, ఏసీపీ కిరణ్‌కుమార్‌, కమిషనర్‌ ఖమర్‌ అహ్మద్‌, ఎంఈవో నాగ్‌నాథ్‌, జెడ్పీ వైస్‌ చైర్‌పర్సన్‌ రజితా యాదవ్‌ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

మొక్కల పంపిణీ

పెర్కిట్‌(ఆర్మూర్‌): ఆలూర్‌ మండల కేంద్రంలో సోమవారం గ్రామస్తులకు సర్పంచ్‌ కళ్లెం మోహన్‌ రెడ్డి హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను పంపిణీ చేశారు. ఉప సర్పంచ్‌ శ్రీనివాస్‌, బీఆర్‌ఎస్‌ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, చిన్నారెడ్డి, లింగం , సంతోష్‌, మనోహర్‌ పాల్గొన్నారు.

షాదీఖానా నిర్మాణానికి భూమి పూజ

మాక్లూర్‌: మండల కేంద్రంలో షాదీఖానా నిర్మాణానికి సోమవారం మైనార్టీ నాయకులు భూమి పూజ చేశారు. సర్పంచ్‌ అశోక్‌రావు, ఎంపీటీసీ వెంకటేశ్వర్‌రావు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎమ్మార్సీకి చేరిన నోట్‌బుక్స్‌



రుద్రూర్‌: రుద్రూర్‌ మండల విద్యా వనరుల కేంద్రానికి సోమవారం ప్రభుత్వ నోట్‌ బుక్స్‌ రెండు విడతలుగా వచ్చాయి. వీటిని పాఠశాలల వారీగా హెచ్‌ఎంలకు త్వరలో అందజేయనున్నట్లు సీఆర్‌పీలు తెలిపారు.

గ్రామీణ స్వయం ఉపాధిపై శిక్షణ

రుద్రూర్‌: గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధిపై శిక్షణ ఇవ్వనున్నట్లు డీఆర్‌డీఏ జాబ్‌ రిసోర్స్‌ పర్సన్‌ సుధాకర్‌ ఒక ప్రకటనలో తెలిపారు. చిక్కడపల్లి గ్రామ పంచాయతీలో కార్యక్రమ వివరాలను సోమవారం సర్పంచ్‌కు వివరించారు. ఆసక్తిగల వారు గ్రామ పంచాయతీలో దరఖాస్తులు అందజేయాలన్నారు.

ఆర్థికసాయం అందజేత

బోధన్‌టౌన్‌(బోధన్‌): బోధన్‌కు చెందిన దేవరాజ్‌ తండ్రి సాయి ప్రసాద్‌ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో బాధిత కుటుంబానికి సోమవారం వైద్య చికిత్స కోసం ఎమ్మెల్యే షకీల్‌ రూ. 9500 ఆర్థిక సహాయం(ఎల్‌వోసీ) ద్వారా అందజేశారు.

దివ్యాంగులకు సామగ్రి..



మోర్తాడ్‌: మోర్తాడ్‌లోని భవిత పాఠశాల విద్యార్థులకు సోమవారం కరుణ ట్రస్ట్‌ ఆధ్వర్యంలో వాటర్‌ బాటిళ్లు, నోటు పుస్తకాలు, పలకలు, కంపాక్స్‌ బాక్కులు, పెన్నులు ఇతర సామగ్రిని పంపిణీ చేశారు. ఎంపీపీ శ్రీనివాస్‌, తహసీల్దార్‌ బావయ్య, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈవో ఆంధ్రయ్య, ట్రస్ట్‌ ఛైర్మన్‌ మహేష్‌ కుమార్‌, సభ్యులు పాల్గొన్నారు.

రుణాలు మంజూరు చేయాలి

రుద్రూర్‌: మైనారిటీ కార్పొరేషన్‌ ద్వారా నిరుపేద ముస్లింలకు రుణాలు మంజూరు చేయాలని మోస్రా, గోవూర్‌కు చెందిన పలువురు యువకులు డిమాండ్‌ చేశారు. ఈమేరకు మోస్రా తహసీల్దార్‌ సాయిలుకు సోమవారం వారు వినతిపత్రం అందజేశారు.

'పంప్‌హౌజ్‌' సందర్శనకు తరలిన రైతులు



కమ్మర్‌పల్లి: మండలంలోని చౌట్‌పల్లి క్లస్టర్‌ పరిధిలోని చౌట్‌పల్లి, బషీరాబాద్‌ గ్రామాల రైతులు సుమారు 400 మంది బస్సులలో ఎస్సారెస్పీ వద్ద గల ముప్కాల్‌ పంప్‌హౌజ్‌ వద్దకు వెళ్లి, వచ్చారు. కాళేశ్వరం నీళ్లు ఎస్సారెస్పీప్రాజెక్ట్‌లోకి కలుస్తున్న దృశ్యాలను వీక్షించడానికి వారు వెళ్లారు.

పెండింగ్‌ బిల్లులను చెల్లించండి

- ఎండీఎం కార్మికుల డిమాండ్‌
- పలు మండలాల్లో నిరసనలు





మాక్లూర్‌లో ధర్నా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు.. ఆర్మూర్‌ పట్టణంలో..

మాక్లూర్‌/ఆర్మూర్‌టౌన్‌/రుద్రూర్‌/బోధన్‌/రెంజల్‌/వేల్పూర్‌: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించి, పెండింగ్‌ బిల్లులను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ, సీఐటీయూ సహా వివిధ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్‌ చేశారు. ఈమేరకు ఆర్మూర్‌, బాల్కొండ, బోధన్‌ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో సోమవారం ఆయా సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు నిరసన ప్రదర్శనలు చేపట్టారు. మాక్లూర్‌లో తహసీల్దార్‌ శంకర్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఆర్మూర్‌, రెంజల్‌, తహసీల్దార్‌ కార్యాలయాల ఎదుట ఎండీఎం కార్మికులు సమ్మె ప్రారంభించారు.

రుద్రూర్‌లో ఎంఈవో శాంతకుమారికి కార్మికులు సమ్మె నోటీస్‌ అందజేశారు. అలాగే బోధన్‌లోని ఆర్డీవో కార్యాలయం ఎదుట, వేల్పూర్‌ తహసీల్దార్‌ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో ఆయా కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



బోధన్‌ పట్టణంలో..



వేల్పూర్‌ మండల కేంద్రంలో..



రెంజల్‌ మండల కేంద్రంలో..

12న విద్యా సంస్థల బంద్‌ జయప్రదం చేయాలి



ఆర్మూర్‌టౌన్‌/బోధన్‌/కమ్మర్‌పల్లి: ఈనెల 12న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న పాఠశాలలు, ఇంటర్‌ కళాశాలల బంద్‌ను జయప్రదం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. ఆర్మూర్‌ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో సోమవారం వాపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నరేందర్‌, ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్‌ కార్యదర్శి నాగరాజు మాట్లాడారు. విద్యారంగంలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలనే డిమాండ్‌తో బంద్‌కు పిలుపునిచ్చామన్నారు. అలాగే బోధన్‌లో నిర్వహించిన సమావేశంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడారు. బంద్‌ను విజయవంతం చేయాలని కమ్మర్‌పల్లి పీడీఎస్‌యూ ఏరియా అధ్యక్ష కార్యదర్శులు అనిల్‌కుమార్‌, నిఖిల్‌ ఒక ప్రకటనలో కోరారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



సోయా పంటను పరిశీలిస్తున్న అధికారులు

బాల్కొండ: సోయా పంటలో రైతులు వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని బాల్కొండ వ్యవసాయ అధికారి మహేందర్‌రెడ్డి సూచించారు. మండలంలోని చిట్టాపూర్‌లో సోమవారం ఆయన సోయా పంటను పరిశీలించారు. ఈసందర్భంగా ఏవో మాట్లాడుతూ.. సోయాలో లద్దెపురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే, నివారణకు కిలోబెల్లం, 10కిలోల తవుడు, తయోడికార్బ్‌ 300 గ్రాములు లేదా క్లోరిపైరిఫాస్‌ 500 ఎంఎల్‌ కలిపి పులియబెట్టి ఉండలుగా చేసి సాయంత్రం వేళల్లో చల్లాలి. లేదా ఎసిఫేట్‌ 300 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేపట్టాలి. రసం పీల్చే పురుగుల నివారణకు ఇమిడా క్లోప్రేడ్‌ 300 గ్రాములు లేదా ఎసిటామెప్రేడ్‌ 100 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. సిబ్బంది నిహారిక, గోవర్ధన్‌ గౌడ్‌, సాయన్న, రాజన్న,పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలివ్వండి



డొంకేశ్వర్‌(ఆర్మూర్‌): పోడు భూములను సాగు చేస్తున్న తమకు ప్రభుత్వం నుంచి పట్టాలు అందజేయాలని కోరుతూ మోపాల్‌ మండలం మంచిప్ప తండావాసులు సోమవారం డీఎఫ్‌వో వికాస్‌ మీనాకు వినతిపత్రం అందజేశారు. గ్రామ శివారులోని రాజులగుట్ట అటవీభూమిలో గత కొన్నేళ్ల తాము పంటలు పండిస్తున్నామని తెలిపారు. కానీ, అటవీ అధికారులు కేసులు పెడతామని భయపెడుతున్నారని, దీంతో సాగును ఆపేశామన్నారు. తమకు పట్టాలు అందజేసి 130 గిరిజన కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

తెలుగు/హిందీ/ఇంగ్లీష్‌



పీవీఆర్‌ మల్టీప్లెక్స్‌(ఆర్మూర్‌)

స్క్రీన్‌-1 –	ఇన్‌స్పైడ్స్‌ – (తెలుగు) – 10.45, 04.20, 9.45 7.11పీఎం (తెలుగు)– 1.15 ఎస్‌పీవై (తెలుగు)–6.50
స్క్రీన్‌-2 –	సామజవరగమన – 10.00, 4.00, 7.00, 10.00, రుద్రంగి–1.00
స్క్రీన్‌-3 –	రంగబలి – 10.40, 1.35, 07.25, 10.20, ఓ సాథియా – 4.30
స్క్రీన్‌-4 –	ఎస్‌పీవై (తెలుగు)– 11.00, భాగ్‌ సాలే–1.55, 10.10 ఉబీ (తెలుగు) – 4.35 సర్కిల్‌ (తెలుగు)–7.20

నూతన కార్యవర్గం ఎన్నిక..

మాదాపూర్‌ గ్రామాభివృద్ధి కమిటీ..

మాక్లూర్‌: మండలంలోని మాదాపూర్‌ గ్రామాభివృద్ధి కమిటీని సోమవారం గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంగోనే భూమేష్‌, కోశాధికారిగా శేఖర్‌, సభ్యులుగా నర్సయ్య, కుమార్‌, రమేష్‌, సురేష్‌, సుమన్‌, చిన్నయ్య, అబీబ్‌, అనుపం రాజులు, గంగాధర్‌ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కు అందజేత

వర్ని: మండలంలోని జాకోర గ్రామంలో సోమవారం పలు బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్‌ ఫండ్‌ చెక్కును స్థానిక ప్రజాప్రతినిధులు అందజేశారు. నాయకులు గిరి, సాయిలు, గణేష్‌, బాలయ్య, దత్తు, శంకర్‌ ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ..



వేల్పూర్‌: మండలంలోని పచ్చలనడ్కుడ గ్రామానికి చెందిన రూపకు సోమవారం నిమ్స్‌లో వైద్య చికిత్స కోసం రూ.లక్ష ఎల్‌వోసీని మంత్రి ప్రశాంత్‌రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా బాధిత కుటుంబీకులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

వడ్డీలేని రుణాలు..

మాక్లూర్‌: మండలంలోని అడవి మామిడిపల్లి గ్రామంలోని మహిళలకు సోమవారం సర్పంచ్‌ చింత మల్లారెడ్డి ప్రభుత్వం మంజూరు చేసిన వడ్డీలేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలపడాలని సర్పంచ్‌ మహిళలకు సూచించారు.